**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 201 | volume::1, Issue:201 | బుధవారం 18 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## ముంబైకు ప్రధాని రాక ముఖ్యమంత్రి స్వాగతం



**–ఉప ముఖ్యమంత్రులు, మంత్రుల హాజరు...**

**ముంబై:** దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ముంబైకు చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి సునేత్రా పవార్‌తో పాటు పలువురు మంత్రులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రధాన మంత్రి రాక సందర్భంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా పలు అధికారిక కార్యక్రమాలు, సమావేశాలు జరగనున్నట్లు సమాచారం. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అంశాలపై చర్చలు జరిగే అవకాశముంది. ప్రధాన మంత్రి రాకతో ముంబైలో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చురుకుదనం పెరిగింది.

## పోలీసు స్టేషన్‌కు ఎర్రబెల్లి తరలింపు



**–మద్దతుగా కవిత, రెడ్యా నాయక్ రాక...**
**–మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్న మాజీ మంత్రి...**

**నర్సింహులపేట:** తొర్రూరు మున్సిపల్ ఎన్నికల ఉద్రిక్తత నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పోలీసులు నర్సింహులపేట పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ పరిణామంతో రాజకీయ వర్గాల్లో ఉద్రిక్తత నెలకొంది. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఆయన అనుచరులు, కార్యకర్తలు పోలీసు స్టేషన్ వద్దకు చేరుకున్నారు. మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కూడా ఎర్రబెల్లికి మద్దతుగా పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. పరిస్థితిని తెలుసుకుని అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొన్నట్లు సమాచారం. పోలీసుల భారీ బందోబస్తు మధ్య పరిణామాలు కొనసాగాయి. మీడియాతో మాట్లాడిన ఎర్రబెల్లి దయాకర్ రావు భావోద్వేగానికి గురయ్యారు. కన్నీళ్లు పెట్టుకుంటూ కార్యకర్తల పట్ల తన అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఎన్నాళ్లుగానో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తాను ఏమి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విధానాలు కాపాడాల్సిన బాధ్యత అందరిదని పేర్కొన్నారు. ఈ ఘటనతో తొర్రూరు రాజకీయాలు మరింత వేడెక్కాయి.

## బయోఏషియా ఘన ఆరంభం




**హైదరాబాద్:** ప్రపంచ జీవవిజ్ఞాన రంగంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలపాలనే సంకల్పంతో బయోఏషియా రెండువందల ఇరవై మూడు వ సంచిక హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సదస్సును ప్రారంభిస్తూ హైదరాబాద్‌ను ప్రపంచ వ్యాక్సిన్ రాజధాని నుంచి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా తీర్చిదిద్దాలనే రాష్ట్ర లక్ష్యాన్ని వెల్లడించారు. ముడి ఔషధాల తయారీ నుంచి జీవసాంకేతిక ఔషధాల ఆవిష్కరణల వరకు సమగ్ర పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో ప్రపంచ జీవవిజ్ఞాన రంగ నాయకులు భాగస్వాములు కావాలని సీఎం ఆహ్వానం పలికారు. కృత్రిమ మేధ, స్వయంచాలక వ్యవస్థలు, జీవవిజ్ఞాన విప్లవం ప్రధాన అంశాలుగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఔషధాలు, జీవసాంకేతికత, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల భవిష్యత్తును నిర్దేశించే వేదికగా ఇది నిలుస్తోందన్నారు.సమాచార సాంకేతిక మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సదస్సు ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడులు, ఆవిష్కరణలు, వ్యాపార విస్తరణకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నదని సీఎం స్పష్టం చేశారు. ప్రపంచ జీవవిజ్ఞాన కేంద్రాలతో పోటీ పడే స్థాయిలో హైదరాబాద్‌ను పరిశోధన, రూపకల్పన, తదుపరి తరపు ఆరోగ్య పరిష్కారాల సమగ్ర కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.గత రెండేళ్లలో జీవవిజ్ఞాన రంగంలో డెబ్బై మూడు వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు ఆకర్షించినట్లు తెలిపారు. జీవవిజ్ఞాన విధానం ప్రకటించి, జీనోమ్ వ్యాలీ విస్తరణతో పాటు సమగ్ర పరిశోధన, ఆవిష్కరణలకు వన్ బయో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. ఈ సదస్సులో ఐదు వందలకు పైగా అంతర్జాతీయ సంస్థలు, నాలుగు వేల మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. వైద్య శాస్త్రానికి విశిష్ట సేవలందించిన ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్‌కు జీనోమ్ వ్యాలీ ఉత్తమత పురస్కారం అందజేశారు.

## మోసానికి మారుపేరు కాంగ్రెస్ కవిత




**హైదరాబాద్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇరవై ఆరు నెలలు పూర్తయ్యినా మహిళలు, విద్యార్థినులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపించారు. మోసానికి మారుపేరు కాంగ్రెస్ అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో మహిళలకు ప్రతి నెల రెండు వేల ఐదు వందల రూపాయలు, తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, నాలుగు వేల రూపాయల పింఛన్ పెంపు వంటి వాగ్దానాలు చేసినప్పటికీ వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత తెలిపారు. ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పడం సరికాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు రాబోయే బడ్జెట్‌లో మహిళలకు రెండు వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయం, విద్యార్థినులకు స్కూటీలు, నాలుగు వేల రూపాయల పింఛన్ పెంపుకు తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. హామీలు నెరవేర్చకపోతే ప్రజల్లో అసంతృప్తి మరింత పెరుగుతుందని హెచ్చరించారు.

## అంతర్జాతీయ కృత్రిమ మేధస్సు మహాసదస్సులో గందరగోళం




**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలో జరుగుతున్న అంతర్జాతీయ కృత్రిమ మేధస్సు మహాసదస్సు తొలి రోజే గందరగోళానికి దారి తీసింది. ప్రపంచ స్థాయిలోనే అత్యంత విస్తృతంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో ప్రతినిధులు తరలివచ్చారు. అయితే ప్రారంభ దినాన నిర్వహణలో తలెత్తిన లోపాల కారణంగా అతిథులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సమాచారం. నమోదు కేంద్రాల వద్ద రద్దీ పెరగడం, సరైన మార్గనిర్దేశం లేకపోవడం వల్ల పలువురు ప్రతినిధులు అయోమయానికి గురయ్యారు. ఈ పరిస్థితిపై కేంద్ర సమాచార సాంకేతిక మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. తొలి రోజు జరిగిన అసౌకర్యానికి క్షమాపణలు తెలిపారు. ప్రభుత్వం సానుకూలమైన, విశాల దృక్పథంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నదని, ఎవరైనా సూచనలు ఇస్తే స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. సమస్యలు తలెత్తిన వెంటనే ప్రత్యేక నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అధికారులు రాత్రింబగళ్లు పర్యవేక్షణ చేస్తున్నారని వెల్లడించారు. కొన్నిచోట్ల చిన్నచిన్న దొంగతనాలు జరిగాయని కూడా అతిథులు ఆరోపిస్తున్నారు. ఎంతో వ్యయప్రయాసలతో వచ్చిన విదేశీ ప్రతినిధులకు తగిన సౌకర్యాలు కల్పించలేకపోయారనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. అయితే మిగిలిన రోజుల్లో లోపాలను సరిదిద్దుతూ సదస్సు ప్రతిష్టను నిలబెట్టేందుకు చర్యలు చేపడుతున్నామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఈ మహాసదస్సు తదుపరి రోజుల్లో ఎలా కొనసాగుతుందన్నది ఆసక్తిగా మారింది.

## డ్రోన్ రంగంలో వేగవంతమైన పురోగతి



**న్యూఢిల్లీ:** దేశంలో డ్రోన్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశవ్యాప్తంగా నమోదైన డ్రోన్ల సంఖ్య ముప్పై ఎనిమిది వేల ఐదు వందల మార్కును దాటినట్లు మంగళవారం విడుదలైన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. ఇదే సమయంలో పౌర విమానయాన నియంత్రణ ప్రధాన కార్యాలయం నుంచి ధృవీకరణ పొందిన దూర పైలట్ల సంఖ్య ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల తొంభైకి చేరినట్లు స్పష్టం అయింది. వ్యవసాయం, భూమి సర్వేలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, విపత్తుల అంచనా, ప్రభుత్వ సేవల అమలు వంటి కీలక రంగాల్లో డ్రోన్లు అంతర్భాగంగా మారాయి. ముఖ్యంగా స్వామిత్వ పథకం కింద దేశంలోని మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల గ్రామాల్లో డ్రోన్ సర్వేలు పూర్తి చేశారు. దీని ఫలితంగా ముప్పై ఒకటి రాష్ట్రాలకు చెందిన ఒక లక్ష ఎనభై రెండు వేల గ్రామాలకు సంబంధించి రెండు కోట్లు డెబ్బై ఆరు లక్షల ఆస్తి పత్రాలను సిద్ధం చేశారు. మహిళా సాధికారతకు కూడా ఈ సాంకేతిక రంగం ఊతమిస్తోంది. నమో డ్రోన్ దీదీ కార్యక్రమం కింద అయిదు వందలకు పైగా డ్రోన్లతో పాటు మొత్తం వెయ్యి తొంభై నాలుగు డ్రోన్లను మహిళా స్వయం సహాయక సంఘాలకు పంపిణీ చేశారు. దేశీయ తయారీ విస్తరణ, పైలట్ల నైపుణ్యాభివృద్ధి దిశగా ప్రభుత్వం మరింత దృష్టి సారిస్తోంది. మానవ రహిత వైమానిక వ్యవస్థల రంగంలో భారత్ ప్రపంచస్థాయి నాయకత్వ స్థానాన్ని సంపాదించడానికి సిద్ధంగా ఉందని అధికారిక ప్రకటన స్పష్టం చేసింది.

## అంగన్వాడీ పర్యవేక్షణ మరియు సహాయ కమిటీ ఎన్నిక



**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:17** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి పర్యవేక్షణ మరియు సహాయ కమిటీని గ్రామపంచాయతీ కార్యాలయంలో రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, ఆధ్వర్యంలో మూడు సెంటర్లకు సంబంధించిన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కమిటీలో తల్లులు బాలింతలు కిశోర బాలికలు రిటైర్డ్ టీచర్ సైన్స్ టీచర్ ఆశ కార్యకర్తలు మహిళా సంఘాల ప్రతినిధులు తో కలిసి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కమిటీలోని సభ్యులు గ్రామంలోని గర్భిణులకు బాలింతలకు మూడు సంవత్సరాల లోపు పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించే విధంగా పనిచేయడం జరుగుతుందని వారు తెలిపారు కావున తల్లులు బాలింతలు కిశోర బాలికలు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ పొన్నాల మణమ్మ, ఆశా కార్యకర్తలు చిన్న పిల్లల తల్లులు గర్భిణీలు కిశోర బాలికలు అంగన్వాడి టీచర్లు మంజుల, శ్రీమతి, అనిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



**కొడిమ్యాల :ఫిబ్రవరి 17 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు (కెసిర్) జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా సన్ రైజ్ హాస్పిటల్ కరీంనగర్ వైద్య బృందం 350 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ పాల్గొన్నారు **BRS**నాయకులు కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆరోగ్యంగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో భాగంగా ఇలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పునుగొటి కృష్ణారావు, తిప్పాయపల్లె గ్రామ సర్పంచ్ లాగల రాజేశం, వివిధ గ్రామాల **BRS** పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీపీూజ లు,**BRs** పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు దీ=హా పార్టీ మండల స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బెజ్జంకిలో ఘనంగ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**బెజ్జంకి, ఫిబ్రవరి 17 (మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద బెజ్జంకి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి అద్వరంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా కీర్తి ఘనించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని ప్రజా రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన సాగిందని,దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందనీ కేసీఆర్ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నదానం మాత్రమే కాదు పర్యావరణ పరిరక్షణ కూడా ముఖ్యం




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఫిబ్రవరి 17 మన వార్త :** అల్వాల్ ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పటికప్పుడు ముందుండే అల్వాల్ మండల్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్వాల్ సీఐ ప్రశాంత్, ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డి,సోషల్ వర్కర్ శ్రీనివాస్ గుప్తా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ, అన్నదానం వంటి పుణ్యకార్యాలు సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అయితే ఇటువంటి కార్యక్రమాల్లో పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు వాడకూడదని, మనం వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులను మూగజీవాలు తిని ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ దీనిపై జాగ్రత్తగా ఆలోచించి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. అలాగే, అన్నదాన కార్యక్రమాల్లో స్టీల్ ప్లేట్లు ఉపయోగించి, భోజనం చేసినవారే వాటిని కడిగి ఉంచే విధానం అమలు చేస్తే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటమే కాకుండా పరిశుభ్రత కూడా మెరుగుపడుతుందని తెలిపారు. సమాజంలో మార్పు ప్రతి ఒక్కరి నుంచే ప్రారంభమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మహత్తర కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉదయం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ వేడుక అనంతరం భక్తులకు, నిరుపేదలకు, అవసరమైన వారికి విశాలంగా భోజన వసతి కల్పించారు. మహిళలు, యువత, సంఘం సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని అన్నసేవలో చురుకుగా సేవలందించారు. కార్యక్రమంలో మంచాల రవీందర్, గుండ జగ్గయ్య, ఉప్పల నరేందర్, అయిత సత్యం, తడక వెంకటేష్, అమర బాలేష్, తోడుపునూరి బాలేష్, కాముని సంతోష్, మంచుకొండ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల సంప్రదాయంగా నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమం సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించడమే లక్ష్యంగా కొనసాగుతోంది. అన్నదానం మహాదానం అనే భావనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సంఘం ప్రతినిధులు తెలిపారు. సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో శాశ్విత అన్నదాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోందన్నారు. ఈ సందర్భంగా శాశ్విత అన్నదాతలను ప్రత్యేకంగా సత్కరించారు. వారి సేవా స్ఫూర్తి సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని సంఘం నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో తాగునీటి సదుపాయం, పారిశుధ్య ఏర్పాట్లు, క్రమబద్ధమైన భోజన పంపిణీ వంటి అంశాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు మరియు స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో పనిచేయడంతో కార్యక్రమం విజయవంతమైంది. సమాజ సేవ పట్ల అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం కట్టుబాటు మరోసారి స్పష్టమైందని ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సానుభూతి, సేవాభావం, పర్యావరణ చైతన్యం మరియు పరస్పర సహకారం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని హాజరైన వారు అభిప్రాయపడ్డారు.

## తెలంగాణ రాష్ట్రసాధకుడు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు



**–జన్మదినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డిపేట పట్టణ కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు...**

**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:17**ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న, పాల్గొని, కేసీఆర్ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. తెలంగాణ అభివృద్ధి దిశగా ఆయన చూపించిన మార్గం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కేసీఆర్, నాయకత్వానికి తమ మద్దతు ప్రకటించారు. తెలంగాణ తండ్రి కేసీఆర్,కి జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలతో ఉత్సాహభరితంగా నిర్వహించారు

## మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, కార్యాలయం వద్ద ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:17** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని, మాజీ జడ్పిటిసి కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72,వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల పార్టీ అధ్యక్షులు వరుస కృష్ణహరి,సింగిల్ విండో మాజీ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎనగందుల నరసింహులు,మాజీ ఎంపీపీ పిల్లి రేణుక,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు,నాయకులు ఇట్టి కార్యక్రమంలో తదితరులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు .

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన సదుపాయాల కోసం మాజీ వార్డు సభ్యులు పూర్ణిమ గణేష్

**–10 కుర్చీలను, పొన్నాల వెంకట్ రెడ్డి మందులు పెట్టుకోవడానికి ర్యాకు ను ఇవ్వడం జరిగినది...**

**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:17** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి



గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన సదుపాయాల కోసం మాజీ వార్డు సభ్యులు దాసరి పూర్ణిమ గణేష్ తన వంతు సహాయంగా పది కుర్చీలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇవ్వడం జరిగినది, మరియు గ్రామ యువ నాయకుడు పొన్నాల వెంకటేష్ రెడ్డి, మందులు పెట్టుకునేందుకు అవసరమైన ర్యాకును, వార్డు సభ్యులు గొర్రె మల్లేష్ యాదవ్, డోర్ కర్టెన్స్‌ను వితరణగా అందజేశారు. ఈ వస్తువులను గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, చేతుల మీదుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాటి దేవయ్య, కొండ ఆంజనేయులు గౌడ్, తీగల ప్రకాష్, డీలర్ చంద్రం, ఆకుల సృజన్, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ గ్రామాన్ని సందర్శించినగ్రూప్ 1 ట్రైనీ అధికారుల బృందం...



**నిజాంపేట ఫిబ్రవరి 17 ( మన వార్త ప్రతినిధి)** చల్మెడ గ్రామానికి ఆరు గురు గ్రూప్ 1 అధికారులు తమ శిక్షణలో క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా చల్మెడ గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల పని తీరును మరియు సమస్యలను పంచాయతీ రాజ్ , పోలీస్, రెవెన్యూ, అగ్రికల్చర్, విద్య, వైద్యం, అంగన్వాడీ మరియు మహిళా సంఘాల పనితీరును గ్రామ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మెన మల్లేష్, ఉపసర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిడిఓ రాజిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట నర్సింహరెడ్డి, ఎం ఇ ఓ యాదగిరి, ఉపాధ్యాయులు రామ్మోహన్ , పంచాయతి వార్డు సభ్యులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, గ్రామ పాలన అధికారి స్వప్న, ఏఎన్ఎమ్ నిర్మలా, ఏంఎల్ హెచ్ పి సౌజన్య, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ కుమార్ , అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్ , మహిళా సంఘం సభ్యులు, కార్యదర్శులు మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్ , ప్రేమ, భాగ్యలక్ష్మీ, రాములు, చంద్రహాస్ , కారోబార్ రమేష్, ఫీల్డ్ అసిస్టంట్ భిక్షపతి, గ్రామ పంచాయతీ సిబ్బంది, మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కి కో ఆప్షన్ మెంబరు అవకాశం ఇవ్వాలి



**పెబ్బేరు.ఫిబ్రవరి 17 ( మన వార్త ప్రతినిధి)**ఎన్నికల పొత్తులో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీల్లో కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (సిపిఐ) పార్టీ కి ఒక కో ఆప్షన్ మెంబరు ఇవ్వాలని సిపిఐ నాయకులు బి శ్రీనివాసులు , శాంతమూర్తి కోరారు. మంగళవారం బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ను కలిసి కోరారు. తెలంగాణ రాష్ట్రం తో 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పాత్రలు ఎన్నికలు పొత్తులు కొన సాగుతున్నాయి గతం తో జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కూడా మిత్ర పక్షంగా సిపిఐ పార్టీ మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి పని చేయడం జరిగింది. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డికి మద్దతు ఇవ్వటం మునిసిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు గా పని చేయడం జరిగింది అని పొత్తులో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీల్లో ఒక కో ఆప్షన్ స్థానాన్ని సానుకులంగా స్పందించి అవకాశం ఇవ్వాలని కోరారు. పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి ను సిపిఐ ఏఐటీయూసీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు గాంధీ రాముడు పెద్దమన్యం మొగిలాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కే.చంద్రశేఖర రావు జన్మదినోత్సవ వేడుకలు మల్కాజ్‌గిరిలో ఘనంగా నిర్వహించారు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 17 మన వార్త:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ ఆవిర్భావానికి ప్రాణప్రదంగా నిలిచిన మహానేత కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినోత్సవాన్ని మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గం వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు, సంక్షేమ చర్యలు, సామాజిక కార్యక్రమాలు చేపట్టి ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అల్వాల్ మీసేవ సెంటర్ మరియు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. వినాయక్ నగర్ నాగలక్ష్మి ఫంక్షన్ హాల్ వద్ద ఉచిత కంటి దంత వైద్య శిబిరాన్ని నిర్వహించి వందలాది మందికి వైద్య సేవలు అందించారు. నేరేడ్మెట్ చౌరస్తా, సైనిక్ పురి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమాలు జరిగాయి. ఓల్డ్ పి.ఎస్. నేరేడ్మెట్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించి అవసరమైన వారికి భోజనం పంపిణీ చేశారు. వినాయక్ నగర్ చౌరస్తా, మల్కాజ్‌గిరి చౌరస్తా వద్ద కేక్ కటింగ్స్ నిర్వహించారు. గౌతమ్ నగర్ డివిజన్ ఐ.ఎన్. నగర్ రావిచెట్టు వద్ద లేబర్ కార్డు నమోదు మరియు వివిధ సంక్షేమ పథకాల నమోదు కార్యక్రమాలు చేపట్టారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అనంత సరస్వతి నగర్ కమాన్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. మౌలాలి డివిజన్ మౌలాలి కమాన్ వద్ద కేక్ కట్ చేశారు. తుర్కపల్లి ఆర్‌యూబి వద్ద కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. నాయకుల పాల్గొనడం ఈ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జెఎసి వెంకన్న, జి.కె. హనుమంత్ రావు, అమీనుద్దీన్, ప్రభాకర్ గౌడ్, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, శ్రీధర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, డోలి రమేష్, చిన్న యాదవ్, ఢిల్లీ పరమేష్, శరణగిరి, సురేష్ తదితరులు హాజరయ్యారు. ప్రజల విశేష స్పందన మల్కాజ్‌గిరి నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కాలనీవాసులు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా జన్మదినాన్ని అర్థవంతంగా జరుపుకోవడం ద్వారా సమాజానికి ఉపయోగపడే సందేశం ఇవ్వడం జరిగింది. మొత్తం మీద, తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు కేసీఆర్ జన్మదినోత్సవం మల్కాజ్‌గిరిలో ఘనంగా, ఉత్సాహంగా, సేవా స్ఫూర్తితో నిర్వహించబడింది.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ 72 వ జన్మదిన వేడుకలు...

**-పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి...**
**-హాజరైన నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17** భువనగిరి బైపాస్ రోడ్డులో గల యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళ వారం రోజు తెలంగాణ జాతిపిత , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72 వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి , భువనగిరి మాజీ శాసనసభ్యులు , బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి , తొమ్మిది న్నరేండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి అభివృద్ధి , సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన కేసీఆర్ దీర్ఘాయుష్షుతో , ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని , మళ్లీ తెలంగాణా ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకున్నారు. ఈ జన్మదిన వేడుకలో నాయకులు కొలుపుల అమరేందర్ , మాజీ మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య , పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్లు చెన్న స్వాతి మహేష్ , చీమల రాజు , నాకోటి నగేష్ , ఏలే భువనేశ్వరి శివ , సీనియర్ నాయకులు శెట్టి బాలయ్య యాదవ్ , కుషాంగాల రాజు , ఖాజా అజీముద్దీన్ , తుమ్మల పాండు , ఇక్బాల్ చౌదరి , గుజ్జ పవన్ , కాదరి ప్రవీణ్ , చిక్క ప్రభాకర్, వాకిటి కుమార్, సురేష్ యాదవ్ , మంద వెంకటేశం , సిరిపంగ సుభాష్ , ముస్త్యాల ఆనంద్ , ఎండి అమ్జత్ , గుండెబోయిన నర్సింహ , ముదిగొండ మహేష్ , ఇండ్ల శ్రీనివాస్ , తుమ్మల వినోద్ , మహిళా నాయకురాళ్లు రత్నాపురం పద్మ , పావని , వనజా తదితరులు పాల్గొన్నారు.



## గుగ్గిళ్ల గ్రామంలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ 72 వ జన్మదిన వేడుకలు



**బెజ్జంకి, ఫిబ్రవరి 17( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో గుగ్గిళ్ళ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంకట్ సురేష్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72 వ జన్మదిన వేడుకలను గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు,కేసీఆర్ అభిమానులు గ్రామ ప్రజలతో కలిసి గ్రామ పంచాయితీ ఆవరణలో క్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొంకటి సురేష్ మాట్లాడుతూ అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి,తొమ్మిది న్నరేండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి అభివృద్ధి,సంక్షేమాలకు చిరునామాగా నిలిచాడని,ఎవరు ఔనన్న కాదన్న తెలంగాణ అభివృద్ధిలో తన మార్పు చూపెట్టిన ఉద్యమ నాయకుడు,రైతులకు సకాలంలో రైతు బంధు వేసి పెట్టుబడులకి ఆసరాగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి, కెసిఆర్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్, శంకర్, బాబు సాధనందం, నంగునూరి రాజయ్య, కిరణ్, మోహన్,బాబు,కుమార్,శ్రీధర్,విజయ్,నవీన్,సురేష్,కార్తీక్, కేసీఆర్ అభిమానులు తదితరులు జరిగింది.

# యధావిధిగా గురువారం ప్రత్యేక గ్రీవెన్స్...



**-నేడొక ప్రకటనలో తెలిపిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17** ప్రతి గురువారం రోజు నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ , ఉద్యోగవాణి కార్యక్రమం యధాతధంగా ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. తేది 19 02 2026 న గురువారం రోజున నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ , ఉద్యోగవాణి కార్యక్రమం యధావిధిగా ఉంటుందని ప్రజలు , ఉద్యోగులు వారి యొక్క సమస్యల పై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు కలెక్టరేట్ కు వచ్చి ఫిర్యాదులు ఇవ్వవచ్చని కలెక్టర్ తెలిపారు.

# విరిగిన చేతి పంపు పట్టించుకునే వారు లేరు



**కొడిమ్యాల : ఫిబ్రవరి 17 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండలకేంద్రం లోని అంగడి బజార్ లోని గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ ముందు గల చేతి పంపు నిత్యం వందల మందికి దాహార్తిని తీర్చేది చేతి పంపు గత కొన్ని రోజుల నుండి మరమ్మత్తులకు నోచుకోక శిథిలావస్తకు చేరుకుంది వారసంత వచ్చింది అంటే నిత్యం వందల సంఖ్యలో చిరు వ్యాపారులు దుకాణ దారుల దాహర్తి తీరుస్తుంది రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బాగు చేయాలని కోరుతున్నారు

# జిల్లాలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17** జిల్లాలో పలు సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ యస్ ఇ , ఈఈ , డిఈ , ఏఈ , ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో అన్ని రకాల అభివృద్ధి పనుల ప్రగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలో మంజూరైన పనుల గురించి ప్రస్తావిస్తూ , ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయని , ఏ మేరకు నిధులు ఖర్చు చేశారని , ఎక్కడెక్కడ సదుపాయాల పునరుద్ధరణ జరిగింది తదితర వివరాలను ఆరా తీశారు. కలెక్టరేట్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ శక్తి భవనం నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మహిళా దినోత్సవం రోజు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని అందుకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలన్నారు. వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టిన నేపద్యంలో నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని , కాంట్రాక్టర్లతో ఒప్పందం ఉన్నప్పటికీ , పనులను ఎందుకు కావడం లేదని నిలదీశారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువు లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని , ప్రజల సౌకర్యాల కల్పన విషయంలో ఎంత మాత్రం రాజీ పడ కూడదని , జాప్యానికి తావు లేకుండా ఆయా విభాగాల వారీగా పనులను విభ జించుకుని , ఏకకాలంలో జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గడువు లోపు పనులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా ముందు కెళ్లాలన్నారు. ఏ చిన్న పని కూడా పెండింగ్ లో ఉండ కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని , నాణ్యతతో పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి సమీక్ష జరిపే సమయానికి అన్ని పనులు ప్రారంభమై , స్పష్టమైన పురోగతి కనిపించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , జడ్పీ సి ఈ ఓ శోభారాణి , జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి , సంబంధిత ఇంజినీరింగ్ విభాగం అధికారులు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ ఛైర్ పర్సన్ సామినేని సుజాత



**-వైస్ చైర్ పర్సన్ కోన ధని కుమార్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...**

**మధిర ఫిబ్రవరి17( మన వార్త):**మధిర మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన సామినేని సుజాత ని ఇల్లందులపాడు తన స్వగృహము నందు మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణా గుప్తా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చావా వేణుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు మిర్యాల వెంకటరమణా గుప్తా సూరంశెట్టి శ కిషోర్, మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి కార్మిక కర్షకులకు ఉపయోగకరమైన సంక్షేమ పథకాలను అందించడం ద్వారానే మధిర ప్రజల ఆభిమానాన్ని చోరకొనడం జరిగిందని సంక్షేమ పథకాల వలన ఈరోజు మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు 21 మంది గెలిచారని స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, యొక్క ప్రత్యేక చొరవ అభివృద్ధి నినాదం రాజకీయాలకతీతంగా అభివృద్ధి అనేటువంటి స్లోగన్ మధిర ప్రజలు విశ్వసించారని అందుకే కాంగ్రెస్ పార్టీకి పటం కట్టారని ఈ విజయంతో మధిర అభివృద్ధికి తొలిమెట్టు అని కొనియాడారు అదేవిధంగా మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ మధిరలో తన స్వగృహము నందు ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ, మాజీ శివాలయం చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,నిడమానూరు వంశీకృష్ణ మధిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాలిక సురేష్, బుచ్చిరెడ్డిపాలెం సర్పంచ్ సంపసాల రామకృష్ణ, సూర్యదేవర కోటేశ్వరావు, ఆవుల కిరణ్ కుమార్, ఫతేపురపు సంగయ్య, రామారావు బోడెపుడి గోపీనాథ్, కోట డేవిడ్, రావిరాల సత్యనారాయణ, నన్నెబోయిన గంగరాజు, రాయల అంజని ప్రసాద్, మైలవరపు చక్రి, సాకే దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీ నరసింహుడి బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వ విప్ ఆహ్వానం...



**-ఆహ్వానించిన యాదగిరిగుట్ట ఆలయ అధికారులు అర్చకులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17** తెలంగాణ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మంగళ వారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యను ఆలయ చైర్మన్ నర్సింహ మూర్తి , అధికారులు , ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను వివరించి , స్వామివారి సేవలో పాల్గొనాలని ప్రభుత్వ విప్ ను కోరారు. బీర్ల అయిలయ్య బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను స్వీకరించి , బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటానని తెలిపారు.

# డంపింగ్ యార్డును నివాసాలకు దూరంగా తరలించాలి



**-దొంతి వీరాచారి సిపిఎం గ్రామ కార్యదర్శి...**

**మధిర ఫిబ్రవరి 17(మనవార్త):**మధిర మండలం సిరిపురం గ్రామంలో ఇళ్లు కు చాలా దగ్గరగా ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ ను వెంటనే గ్రామ నివాసాలకు దూరంగా తరలించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు స్థానిక పంచాయతీ కార్యదర్శి కి మరియు సర్పంచ్ కి వినతిపత్రం ద్వారా తన సమస్యను తెలియజేశారు. డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల నివసించే వారందరికీ భరించలేని దుర్వాసన, దోమలు వల్ల ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. దీంతోపాటు డంపింగ్ యార్డ్ ఉన్న స్థలం చాలా పెద్ద గొయ్యిలో ఉండటంవల్ల వర్షాకాలానికి మొత్తం నీటితో నిండిపోయి సంవత్సరం అంతా గుంటలలో నీరు అలాగే ఉండిపోతుంది . దీనివల్ల అండర్ గ్రౌండ్ వాటర్ కలుషితం అయిపోయి ఆ చుట్టుపక్కల నివసించే ఇళ్లలోని బోర్ వాటర్ రంగు, వాసన మారిపోయి, ఆ నీరు వాడటం వల్ల చర్మ వ్యాధులు తరచూ అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. కనీసం రోజువారి అవసరాలకు కూడా వాడుకోవడానికి వీలు లేకుండా ఉంది. ఈ డంపింగ్ యార్డ్ చుట్టూ సుమారు 60 కుటుంబాల వారికి చాలా తీవ్రమైన సమస్యగా ఉంది. దయచేసి మా సమస్యను త్వరగా పరిష్కరించాలని సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మరియు రెండో వార్డ్ మెంబర్ దొంతి వీరాచారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుడుపుగంటి సురేష్, పొర్ల గోపి,మంద్రస్ గోపి ,కేతవరపు రఘు పొర్ల తిరుపతి రావు ,మద్రాసి నరేష్ ,దూదేకుల సైదులు ,పరస హనుమంతురావు ,దేవరకొండ శీను ,చిన్న హుస్సేన్,మండ్రాసి జాను పైడిపల్లి లక్ష్మం, వెంకట్రామ మరియుమరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రబీ 2025-26 ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17** రబీ 2025-26 వరిధాన్యం కొనుగోలుకు సంబంధించి సంబంధిత అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని , రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మంగళవారం రోజు అదనపు కలెక్టర్ తన చాంబర్ లో ధాన్యం సేకరణలో ప్రాతి నిధ్యం వహిస్తున్న సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా టోకెన్ పద్ధతి ద్వారా కొనుగోళ్లు జరిపి , ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఎత్తు , పల్లాలు సరి చూసుకుని , కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో సరైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనగా , వేయింగ్ మెషీన్ లు , ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు , టార్పాలిన్ లు , గన్నీ బ్యాగులను సరిపడా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి కనీసం 50 టార్పాలిన్ షీట్లను అందజేయాలని సూచించారు. అదే విధంగా వేసవి దృష్ట్యా రైతులకు , నిర్వాహకులకు , సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు , నీడ , షెడ్లు , టెంట్లు , కుర్చీలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తదుపరి అన్ని పిపిసి కేంద్రాల వారు పిసి ఎస్ఏపి పోర్టల్ యందు సంబంధిత ఎంట్రీస్ ఈ నెల చివరిలోగా నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , జిల్లా పౌర సరఫరాల అధికారి రోజా రాణి , పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు హరికృష్ణ , జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి , సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మొలంగూర్ శివాలయం నూతన కమిటీ ఎన్నిక



**-అధ్యక్షులుగా:-గాజుల మహేష్...**

**శంకరపట్నం:ఫిబ్రవరి17(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో పురాతన శివాలయం అభివృద్ధికై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆలయ అర్చకులు బంగిమఠం నాగయ్య మరియు శివప్రసాద్ తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా గాజుల మహేష్,గౌరవ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ పూదరి రాజు,గౌరవ ఉపాధ్యక్షులుగా ఉప సర్పంచ్ దండు రాజేష్,ప్రధాన కార్యదర్శి రాయిని రమేష్,ఉపాధ్యక్షులు రాయిని వెంకట్,కోశాధికారి చీకట్ల సతీష్,కార్యనిర్వాహక కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి,మహారాజ పోషకుడు తమ్మిశెట్టి సత్యనారాయణ,ముఖ్య సలహాదారులుగా నరహరి బుచ్చిరెడ్డి,ఆకుల మల్లయ్య,జక్కని సంజయ్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా వాలే బాబన్న,బోగ అరుణ్,చిరుత ప్రవీణ్,వావిలాల సత్యనారాయణ,కదిరే కొమురయ్య,అన్నం బుచ్చిరెడ్డి,మరాఠి సుమతి,చిట్ల శ్రీరాములు,జంపాల చిట్టిబాబు కన్నం సదానందం,మాచర్ల కుమార్,పొద్దుటూరి నాగరాజు,దాసారపు సాగర్,చీకట్ల శ్రీనివాస్,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గా గాజుల అరవింద్,చీకట్ల నవీన్,గాజుల వినయ్,చిరుత కిషోర్,గాజుల శ్రీకాంత్,గాజుల అభిషేక్ లను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆలయ అర్చకులు బంగిమటం శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

## మేయర్ ను సన్మానించిన బీజేపీ నాయకులు



**శంకరపట్నం:ఫిబ్రవరి17(మన వార్త ప్రతినిధి)** నూతనంగా ఎన్నికైన కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ను శంకరపట్నం మండల బీజేపీ నాయకులు తీగలగుంటపల్లెలో ఆయన నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిశారు.శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మేయర్ ను కలిసిన వారిలో బీజేపీ మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్,జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమిరెడ్డి,నాయకులు కొయ్యడ అశోక్,రాసమల్ల శ్రీనివాస్,బిజిలి సారయ్య,పోతునూరి రాజు,అరవింద్ తదితరులు ఉన్నారు.

## స్వర్ణగిరి కోలనులో శ్రీవారికి సుదర్శన చక్రస్నానం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పదవ రోజైన మంగళవారం ఆలయ ప్రాంగణంలో వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. నేటి ఉదయం స్వామి వారికి అత్యంత భక్తిశ్రద్ధలతో 'అష్టోత్తర శతకలశాభిషేకం' నిర్వహించారు. మంగళ వాయిద్యాలు , వేద మంత్రోచ్చారణల నడుమ 108 పవిత్ర కలశాలతో స్వామి వారికి అభిషేక సేవను భక్తులు కనులారా వీక్షించి తరించారు. బ్రహ్మోత్సవాల విశిష్ట ఘట్టమైన 'సుదర్శన చక్రస్నానం' జల నారాయణుడి సన్నిధిలో అత్యంత వేడుకగా జరిగింది. పవిత్ర జలాల్లో సుదర్శన స్వామివారికి శాస్త్రోక్తంగా పుణ్యస్నానం ఆచరింప జేశారు. లోక కళ్యాణార్థం జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు సతీమణి విజయమ్మ , ఆలయ జిఎం శ్రీనివాస్ , అర్చక పండితులు , అశేష భక్తజనులు పాల్గొని పునీతు లయ్యారు. గోవింద నామస్మరణతో మారుమోగిన స్వర్ణగిరి క్షేత్రం..భక్తుల కోలాహలం మధ్య ఈ బ్రహ్మోత్సవ వేడుకలు అత్యంత దిగ్విజయంగా ముగిసాయి.

## సిఎంతో భేటీ అయిన బీర్ల అయిలయ్య ,చామల కిరణ్ కుమార్ రెడ్డి...

**-జనగామను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం...**

**-ప్రభుత్వ విప్ ఆయిలయ్యను ఎంపీ చామల కిరణ్ ను అభినందించిన సీఎం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర సచి వాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మంగళ వారం రోజు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీల చైర్మన్ , వైస్ చైర్మన్ తోపాటు కౌన్సిలర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామన్న మాట మేరకు నేడు సిఎం రేవంత్ రెడ్డిని కలిసి పలు అంశాలను చర్చించారు. ఆ తర్వాత జనగామ మున్సిపాలిటీలో బీర్ల ఆయిలయ్యకి ప్రత్యేక బాధ్యతలు అప్పజెప్పిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ని ఎంపిక చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం తోపాటు జిల్లాలో ఉన్న అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాలని వాటికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ జనగామను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం వంటి పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య , చామల కిరణ్ కుమార్ రెడ్డిలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.



## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి...

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17** ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు , ఈ.ఆర్.ఓ , ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని , ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు , ఇతర అధికారు లను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని , బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు , ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని , పెండింగ్ లో ఉన్న ఫారం 6 , 7 , 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు , భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , తహసీల్దార్లు , ఎన్నికల అధికారులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు రోజులు అల్పాహార పంపిణీ కార్యక్రమం విజయవంతం



**వేములవాడ ఫిబ్రవరి 17 (మన వార్త)**వేములవాడలోని హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా వచ్చిన భక్తులకు రెండు రోజులు అల్పాహార పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులకు అల్పాహారం వాటర్ బాటిల్స్ అందించారు. ఈ సందర్భంగా హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ అల్పాహార పంపిణీ కార్యక్రమానికి మాకు సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఇలాగే మీ సహాయ సహకారాలతో ఇంకా మునుముందు సేవా కార్యక్రమాలు చేపడతామని సమాజ సేవలో మా వంతుగా సేవ చేస్తున్నామని అందరం సమాజ హితం కోసం పనిచేయాలని ఈ సందర్భంగా హరిహర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు

## స్ఫూర్తిగా నిలవాలి ఉన్నత స్థానాలకు ఎదగాలి




**కోనరావుపేట,ఫిబ్రవరి -17 (మన వార్త)**ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని.. ఉన్నత స్థానాలకు ఎదిగి తమ ప్రాంతంలోని మిగతాహొ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి మ్యాథ్స్ పరీక్షలు కొనసాగుతుండగా,హొఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ పరిశీలించారు. స్కిల్ ఇండియా లో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద విద్యాలయంలో రిటైల్ ల్యాబ్లో హొవిద్యార్థులు శిక్షణ పొందుతుండగా, ఇంచార్జి కలెక్టర్ వారితో మాట్లాడారు.వ్యాపారంలో మెలకువలు, వివిధ అంశాల్లో విద్యార్థులు పొందిన అనుభవాన్ని వివరించారు. అనంతరం 9వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. అన్ని సబ్జెక్టులకు సంబందించిన సెలబస్ పూర్తి అయిందా అని ఆరా తీశారు. హొఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి హొఅన్ని సబ్జెక్టుల పాఠాలు మరోసారి చదివి వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ తరగతిలోని అంశాలు పై తరగతుల్లో ఇంకా వివరంగా ఉంటాయని తెలిపారు. ఇప్పుడే ప్రతి సబ్జెక్టు, పాఠాలపై మంచి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ విద్యాలయంలో చదివేందుకు వచ్చిన మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ వృత్తులు, ఆర్మీ, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు.మధ్యాహ్న భోజనం తయారీ పరిశీలన విద్యాలయంలో మధ్యాహ్న భోజనం తయారీనిహొఇంచార్జి కలెక్టర్హొపరిశీలించారు. మెనూ ప్రకారం సిద్ధం చేసిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. హొకోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర పదార్థాల నాణ్యతా, గడువు తేదీని పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూం నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్,హొతహసీల్దార్ వరలక్ష్మి,హొఎంపీడీఓ స్నిగ్ధ,పీఆర్, సింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి



**కోనరావుపేట,ఫిబ్రవరి 17 (మన వార్త)**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోహొఏనుగుల భగవాన్ రెడ్డి,హొనిమ్మపల్లి గ్రామంలో విక్కుర్తి రేణుకహొఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు.మండలానికి మొత్తం 577 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 460 ఇండ్లకు ముగ్గు పోయగా, బేస్ మెంట్ లెవెల్ లో 401 ఇండ్లు, 325 ఇండ్లు గోడల వరకు, 287 ఇండ్లు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని హౌసింగ్ అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముగ్గు పోసిన వారి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని,హొబేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు,హొఅక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు,హొతుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం కావాలని సూచించారు. లబ్దిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు,హొవడ్రంగి ఇతర పని వారితోహొమాట్లాడి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు.సమావేశంలో తహసీల్దార్ వరలక్ష్మి,హొఎంపీడీఓ సింగ్ ఏఈ,హొతదితరులు పాల్గొన్నారు.

## కేవీలో పదో తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**తంగళ్ళపల్లి, ఫిబ్రవరి -17 (మన వార్త)**తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని కేంద్రీయ విద్యాలయం(కేవీ)లో సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి పరీక్షలు కొనసాగుతుండగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. కేంద్రీయ విద్యాలయంలో సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి పరీక్షల్లో భాగంగా మ్యాథ్స్ పరీక్ష నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేశారు.పరిశీలనలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శేషా ప్రసాద్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

## ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి




**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -17 (మన వార్త)** ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు ప్రోజెని మ్యాపింగ్లో మరింత వేగవంతం చేయాలని సూచించారు. 2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజువారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారుల ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేయాలని సూచించారు. ఫామ్ 6, 6 ఏ, 7, 8 పెండింగ్ లో పెట్టవద్దని ఆదేశించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీఓ కార్యాలయం డీఏఓ ఉమారాణి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**వాజేడు పిబ్రవరి 17 మనవార్త** తెలంగాణ రాష్ట్ర సాధనకోసం నూతన పార్టీని ఏర్పాటు చేసి రాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రాణాలు పనంగా పెట్టి నిరాహారదీక్ష చేసి తెలంగాణ రాష్ట్రం సాధించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72 వ జన్మదిన వేడుకలు మండలంలోని ధర్మావరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేసుకున్నారు.ధర్మరవం గ్రామంలో యూత్ నాయకులు గార తిరుపతి ఏర్పాటు చేసిన వేదికకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెరుమాళ్ళ రామకృష్ణరెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు కొత్తగట్టు సంబమూర్తి హాజరై కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.ఈ వేడుకలలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.17 పిబ్రవరి 1954 వ సంవత్సరం సిద్ధిపేట జిల్లా మండలం,చింతామడక గ్రామంలో రాఘహారావు,వెంకటమ్మ దంపతులకు కెసిఆర్ జన్మించారు.కెసిఆర్ కు 9 సోదరులు,ఒక్క అన్నయ్య ఉన్నారు.

## కొత్తగూడెం 5౦వ డివిజన్లో శుభ్రతా అభియాన్ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేగవంతం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 17 మనవార్త ప్రతినిధి** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్లో కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శేఖరణ (డ్రైనేజీ/వ్యర్థాల తొలగింపు) పనులు వేగవంతంగా చేపడుతున్నారు.ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో డివిజన్లోని ప్రధాన వీధులు, కాలనీలు మరియు డ్రైనేజీ కాల్వల వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ పనులు సమగ్ర ప్రణాళికతో కొనసాగుతున్నాయని కార్పొరేటర్ తెలిపారు.డివిజన్ ప్రజల ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బృందాలను నియమించి శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మురుగు కాల్వల శుభ్రపరిచే పనులు, చెత్త సేకరణ, నీటి నిల్వలు తొలగింపు వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజల సహకారంతో డివిజన్ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చడం మా లక్ష్యం. ప్రతి ఒక్కరూ చెత్తను నిర్దిష్ట స్థలాల్లో వేయాలి" అని విజ్ఞప్తి చేశారు.స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, డివిజన్లో శుభ్రత చర్యలు కొనసాగాలని కోరుతున్నారు.

# శభాష్ అయిలయ్య...!



**-ప్రభుత్వ విప్ బీర్లకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంస...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17** మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించావు.. శభాష్ అంటూ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యను ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం రోజు ఆయన సీఎంను కలిశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం ఆరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగిరిన విషయం తెలిసిందే. ఉత్కంఠ భరిత వాతావరణంలో జనగామ మున్సిపాలిటీ కూడా ' హస్త ' గతమైంది. జనగామలో విప్ బీర్ల ఆయిలయ్య ప్రచారం నిర్వహించిన వార్డులలో కాంగ్రెస్ గెలుపొందింది. చైర్ పర్సన్ కడకంచి బాలమణి ఎన్నికలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇలా సమన్వయంతో ముందుకు సాగితే రానున్న జడ్పీ ఎన్నికల్లో కూడా అద్భుత ఫలితాలు వస్తాయంటూ సీఎం వ్యాఖ్యానించినట్లు తెలిపారు. మున్సిపాలిటీల సమగ్రాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని విప్ అయిలయ్య విజ్ఞప్తి చేయగా , సీఎం సాను కూలంగా స్పందించారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆర్ జన్మదిన వేడుకలు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 17( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే సీ ఆర్ 72వ జన్మదిన వేడుకలు జమ్మికుంట లో బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వాన్ని గడగడలాడించి తెలంగాణ రాష్ట్రం సాధించి తెలంగాణ జాతి పితగా పేరు సంపాదించుకున్నారు. నీళ్లు నిధులు నియామకాలు నినాదంతో కోటి ఎకరాలకు పంట నీళ్లు అందించి, లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిధులు సమాకుర్చడంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు.తెలంగాణ అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసింది కే సీ ఆర్ అని కొనియాడారు.మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని 2028లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో నూతన కౌన్సిలర్లు ఫెరోజ్, చింతల శ్రీనివాస్, కోలుగురి సురేష్, మంద రాధ,పోలు దివ్య, పోల్నేని అజయ్, మైస శిరీష, బచ్చు మాధవి శివశంకర్, పోల్నేని శిల్ప,పొనగంటి రామ్మూర్తి, కోలుగురి సురంజాన్,మొలుగు ప్రణీత, చుంచు రమాదేవి, మరియు వార్డు అధ్యక్షులు నాయకులు పురేళ్ళ రాము, బిట్ల శ్రీనివాస్, బిట్ల తిరుపతి, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి కాయలు పూజ సామాగ్రి అమ్మకం బహిరంగవేలం..



**ఇల్లందకుంట, జనవరి 17, (మనవార్త ప్రతినిధి):**ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయల అమ్మకం,పూజసామాగ్రి కొబ్బరి ముక్కలు పోగు చేయుటకు సీల్డ్ టెండర్ నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 18న బుధవారం ఉదయం 10 గంటలకు దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించే సీల్డ్ టెండర్ ప్రక్రియకు ఆధార్ కార్డ్, రూ,100 బాండ్ పేపర్ తో హాజరుకావాలని సూచించారు. టెండర్ కాలపరిమితి ఒక సంవత్సరం పాటు అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.దేవస్థానం ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ఈ టెండర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనికీ లైసెన్స్ కొరకు ధరావత్ రెండు లక్షల రూపాయలు, కొబ్బరి ముక్కలు ప్రొగు చేసుకొనుటకు ధరవత్తు లక్ష రూపాయలుగా నిర్ణయించడం అయినదని రామారావు అన్నారు.

# వార్డు ప్రజలకు వందనాలు..



**-8వ వార్డు కౌన్సిలర్ సురేష్...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 17( మన వార్త ప్రతినిధి):**8 వ వార్డు ప్రజలకు ఎల్లపుడూ అండగా ఉంటూ వార్డు అభివృద్ధికి పాటుపడతానని 8వ వార్డు నూతన కౌన్సిలర్ కోలుగూరి సురేష్ అన్నారు.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డు కౌన్సిలర్ గా బీ ఆర్ ఎస్ పార్టి అభ్యర్థి గా పోటీ చేయగా తనకు మద్దతు తెలిపి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు,అండగా నిలిచిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.విజయం సాధించిన సందర్బంగా మంగళవారం వార్డు లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వందనాలు తెలిపారు.ఆదరించి ఆశీర్వదించిన ప్రజలకు అండగా ఉంటూ,వార్డు అభివృద్ధి,సంక్షేమానికి పాటుపడతానని తెలిపారు.

## కొ ఆప్షన్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యేకి వినతి...



**-28 వ వార్డు మాజీ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ మున్సి పాలిటీకి సంబంధించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు , సుమారు 50 సంవత్సరాలు నిర్విరామంగా పార్టీకి సేవలు అందించి ఇప్పటి వరకు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఏ పార్టీలు మారకుండా కేవలం పార్టీ కోసం నిరంతరంగా కష్టపడ్డ సౌమ్యుడు బీసీ పద్మశాలి కులానికి చెంది 3 పర్యాయాలు అప్పటి దివంగత నేత కాంగ్రెస్ నాయకులు సిద్ధుల హరినాథ్ కి కుడి భుజంగా ఉండి వైస్ చైర్మన్ పదవిని గెలిపించుకుని ప్రస్తుత 28 వ వార్డు నుండి ఒకసారి ఓడిపోయి రెండోసారి గెలవడం జరిగింది. ఈ మున్సిపల్ ఎలక్షన్స్ లో పోటీ చేయడానికి అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ విజయం కోసం భువనగిరి శాసనసభ్యుల ఆదేశాల ప్రకారం సుధగాని. సరిత-రాజు గెలుపులో తన కుటుంబం కీలకంగా మారి వార్డును కాంగ్రెస్ కంచు కోటగా మార్చి మరొకసారి సేవలందించిన వ్యక్తి మాజీ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్ కి , పార్టీ సీనియర్లకి నాకు కో ఆప్షన్ మెంబెర్ గా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , భువనగిరి నియోజకవర్గం యూత్ ఐకాన్ కుంభం. కీర్తి రెడ్డి , పట్టణ కాంగ్రెస్ నాయకులను 28 వ వార్డు మాజీ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్ కోరుచున్నారు.

# చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసన

**ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 17:( మన వార్త ప్రతినిధి):**కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు,హైదరాబాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు డప్పు రామస్వామి,శంకర్, శివకుమార్,సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్,పానుగంటి శ్రీనివాస్, యార్వ నరేష్,మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

## 18 నుండి 28 వరకు శ్రీలక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17** ఈ నెల 18 నుండి 28 వరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజు కలెక్టర్ తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నుంచి 28 వరకు నిర్వహించే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు కేటాయించిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. విఐపి లను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి రోజు వివిధ ప్రాంతాల నుండి దేవాలయానికి ఎక్కువ మంది భక్తులు వస్తారని దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లను చేయాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ఈ నెల 24 న స్వామి వారి ఎదుర్కోలు మహోత్సవం , 25 న స్వామి వారి కళ్యాణ మహోత్సవ మునకు , 26 న స్వామి వారి దివ్య విమాన రథోత్సవ కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత ఏర్పాట్లు , భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ , ప్రోటోకాల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని , ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి , క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత , శానిటేషన్ , తాగునీటి సదుపాయాలు , మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు , ట్రాఫిక్ నిర్వహణ , భద్రతా , పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. గుట్ట పైకి వెళ్ళే ఘాట్ రోడ్లలో చిన్న చిన్న గుంతలకు , కాళి నడకన నడిచే ఫుట్ పాత్ లు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని , గుట్ట పైన , బస్టాండ్ వద్ద మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. సూదుర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ వారు అదనపు బస్సులు నడపడంతో పాటు పాత బస్టాండ్ నుండి గుట్ట పైకి షట్టల్ సర్వీసులు నడపాలన్నారు. రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని టీమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఫైర్ సేఫ్టీ అధికారులు గుట్ట పైన కింద వెహికల్స్ ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండాలన్నారు. మంచినీటి కొరత లేకుండా నిరంతరం నీరు వచ్చేలా మిషన్ భగీరథ అధికారులు పర్యవేక్షణ జరపాలన్నారు. ఫిబ్రవరి 18 నుంచి 28 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తుల భాగస్వామ్యంతో గొప్పగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ సమావేశంలో భువనగిరి ఆర్డీఓలు కృష్ణారెడ్డి , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి బొల్లారం 190 డివిజన్‌లో కేసీఆర్ బర్త్‌డే గ్రాండ్ సెలబ్రేషన్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 17 మన వార్త :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ ఆవిర్భావ శిల్పి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినోత్సవాన్ని 190 డివిజన్ తుర్కపల్లి బొల్లారం పరిధిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భారీగా పాల్గొన్న నాయకులు, ప్రజలు ఈ వేడుకల్లో భాస్కర్ రెడ్డి, కృష్ణ, చెలిమెల మహేష్, గణేష్, శోభన్, సాయినాథ్ గౌడ్, దేవేందర్, జైపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి,అనిల్ కిషోర్ గౌడ్,డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, మొహమ్మద్ జావిద్, ఢిల్లీ పరమేష్, శరణగిరి,తదితర నాయకులు పాల్గొన్నారు. కాలనీవాసులు వెంకట్ స్వామి, రామ కృష్ణ మరియు మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.మొత్తంగా, 190 డివిజన్ తుర్కపల్లి బొల్లారం లో భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జన్మదినోత్సవం సేవా కార్యక్రమాలతో, ప్రజల భారీ స్పందనతో విజయవంతంగా ముగిసింది. తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఆశయాల సాధనకు కట్టుబడి ఉంటామని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.

## కొత్తగూడెం 50వ డివిజన్‌లో శుభ్రతా అభియాన్ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేగవంతం

- గెలిచిన వెంటనే పరిశుభ్రతా పనులు వేగవంతం...
- ఆరోగ్యకర డివిజన్ 50వ వార్డు కార్పొరేటర్ దాసరి...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 17 మనవార్త ప్రతినిధి** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్‌లో కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శేఖరణ (డ్రైనేజీ/వ్యర్థాల తొలగింపు)



పనులు వేగవంతంగా చేపడుతున్నారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో డివిజన్‌లోని ప్రధాన వీధులు, కాలనీలు మరియు డ్రైనేజీ కాల్వల వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ పనులు సమగ్ర ప్రణాళికతో కొనసాగుతున్నాయని కార్పొరేటర్ తెలిపారు. డివిజన్ ప్రజల ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బృందాలను నియమించి శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మురుగు కాల్వల శుభ్రపరిచే పనులు, చెత్త సేకరణ, నీటి నిల్వలు తొలగింపు వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజల సహకారంతో డివిజన్‌ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చడం మా లక్ష్యం. ప్రతి ఒక్కరూ చెత్తను నిర్దిష్ట స్థలాల్లో వేయాలి" అని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, డివిజన్‌లో శుభ్రత చర్యలు కొనసాగాలని కోరుతున్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు...





**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 17 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా నేడు మూడవరోజు గ్రామదేవతలకు కోణాల ఊరేగింపు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మైనంపల్లి హనుమంతరావు సతీమణి వాణి హాజరై సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉత్సవాలకు హాజరైన మైనంపల్లి వానికి ఆలయ పూజారి ప్రసాద్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం ఆమె బోనం ఎత్తుకొని ఉత్సవాలలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరైన మైనంపల్లి వాణిని స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ రాజిరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు, పోతరాజుల విన్యాసాలు సూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి, అమ్మవారి అలంకరణ వేషాధారణ రంగురంగుల విద్యుత్తు వెలుగులు డీజే సౌండు యువకుల నృత్యాలు కేరింతల మధ్య ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి, ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సోమేశ్వర స్వామి దేవాలయం 55 వార్షికోత్సవ వేడుకలు నాలుగు రోజుల పాటు నిర్వహించుకోవడం జరుగుతుందని నేడు మూడవరోజు ఉదయం అగ్నిగుండాల దాటడం,





గ్రామదేవతలకు బోణాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈనెల 18వ తేదీన స్వామి వారి కళ్యాణం, రథోత్సవం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు స్వామివారి కృపా కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషా ఉండాలని ఆయన స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సర్పంచ్ చంద్రశేఖర్, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కామారం సర్పంచ్ గడ్డం సుజాత, చిన్న శంకరంపేట ఉప సర్పంచ్ భాను ప్రసాద్, కామారం ఉపసర్పంచ్ గడీల సుధాకర్, మాజీ ఎంపీటీసీ రాధిక కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ లు శ్రీమాన్ రెడ్డి, రామకృష్ణయ్య, కుమార్ గౌడ్, హేమలత సుధాకర్, యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సానా సత్యనారాయణ, యాదవరావు, రాజాసింగ్, చిరంజీవి, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

## వేరుశనగ పంట రైతులకు ఆదాయం, నేలకు పోషకం

**డెస్క్ ,**రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృత సాగు వేరుశనగ పంట తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తృతంగా సాగు చేయబడుతున్న వాణిజ్య పంటగా వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. ఎండలకు కొంతమేర తట్టుకునే గుణం ఉండటంతో వర్షాధార ప్రాంతాల్లో కూడా ఈ పంట సాగు చేస్తున్నారని పేర్కొంటున్నారు. తక్కువ



కాలంలో పండే పంట కావడంతో రైతులకు త్వరగా ఆదాయం అందించే అవకాశం ఉందని చెబుతున్నారు. నేల సారాన్ని పెంచే పంట వేరుశనగ ఒక పప్పుధాన్య పంటగా నేలలో నైట్రోజన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తద్వారా తర్వాత వేసే పంటలకు కూడా మేలు జరుగుతుందని పేర్కొంటున్నారు. పంటల మార్పిడి విధానంలో వేరుశనగను చేర్చడం నేల ఆరోగ్యానికి అనుకూలమని సూచిస్తున్నారు. దిగుబడి, మార్కెట్ ప్రభావం వేరుశనగ దిగుబడి వర్షపాతం, నేల నాణ్యత, విత్తనాల రకంపై ఆధారపడి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. సరైన విత్తనాల ఎంపిక, సమయానికి ఎరువుల వినియోగం, పురుగుమందుల నియంత్రణతో మంచి దిగుబడి సాధ్యమని పేర్కొంటున్నారు. మార్కెట్ ధరలు మారుతూ ఉండటం రైతులకు ఒక సవాలుగా మారుతున్నదని చెబుతున్నారు. విలువ ఆధారిత ఉత్పత్తులతో ఆదాయం పెంప వేరుశనగ నుంచి నూనె, పల్లీలు, పల్లీ చట్నీ పొడి వంటి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు గ్రామీణ ప్రాంతాల్లో పెరిగితే రైతులకు మరింత లాభం చేకూరుతుందని పేర్కొంటున్నారు. సరైన సాగు పద్ధతులు, మార్కెట్ అవగాహనతో వేరుశనగ పంట రైతులకు స్థిరమైన ఆదాయ వనరుగా మారవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## లివర్ ఆరోగ్యం-శరీర శుద్ధి కేంద్రాన్ని కాపాడుకోవాలి



**డెస్క్,** లివర్ పాత్ర ఏమిటి? లివర్ మన శరీరంలో అతిపెద్ద అంతర్గత అవయవంగా పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది రక్తాన్ని శుద్ధి చేయడం, పోషకాలను నిల్వ చేయడం, శరీరానికి అవసరమైన రసాయనాలను తయారు చేయడం వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తుందని పేర్కొంటున్నారు. లివర్ సరిగా పనిచేయకపోతే శరీరంలోని అనేక వ్యవస్థలు దెబ్బతింటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లివర్ సమస్యల కారణాలు అధిక మద్యం సేవించడం, ఫ్యాటీ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం, మధుమేహం, ఊబకాయం లివర్ వ్యాధులకు ప్రధాన కారణాలుగా వైద్యులు చెబుతున్నారు. వైరల్ ఇన్ఫెక్షన్లు కూడా లివర్‌పై ప్రభావం చూపుతాయని పేర్కొంటున్నారు. నొప్పి నివారణ మందులను తరచూ వాడటం కూడా లివర్‌కు హానికరమని సూచిస్తున్నారు. గమనించాల్సిన లక్షణాలు అలసట, ఆకలి లేకపోవడం, కడుపు ఉబ్బరం, చర్మం పసుపు రంగులోకి మారడం వంటి లక్షణాలు లివర్ సమస్యలకు సూచనలని వైద్యులు చెబుతున్నారు. మూత్రం గాఢ రంగులో ఉండటం, కళ్లలో పసుపు వర్ణం కనిపించడం కూడా హెచ్చరికలని పేర్కొంటున్నారు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. లివర్ ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు సమతుల్య ఆహారం, తక్కువ నూనె□తక్కువ కొవ్వు ఆహారం తీసుకోవడం లివర్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. మద్యం పూర్తిగా మానుకోవడం లేదా పరిమితంగా మాత్రమే వినియోగించడం అవసరమని సూచిస్తున్నారు. వ్యాయామం ద్వారా బరువు నియంత్రణలో ఉంచడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని పేర్కొంటున్నారు. సరైన జీవనశైలితో లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మినరల్ వాటర్ అవగాహన వినియోగం అవసరం



**డెస్క్,** పట్టణ జీవనంలో మినరల్ వాటర్ వినియోగం పెరుగుదల పట్టణాల్లో శుద్ధమైన తాగునీటి అవసరం పెరుగుతున్న నేపథ్యంలో మినరల్ వాటర్ వినియోగం విస్తృతంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ప్రయాణాలు, సమావేశాలు, కార్యక్రమాల్లో బాటిల్ నీరు సాధారణంగా మారిందని పేర్కొంటున్నారు. కాలుష్యం భయం కారణంగా చాలామంది మినరల్ వాటర్‌ను సురక్షిత ఎంపికగా భావిస్తున్నారని చెబుతున్నారు. మినరల్ వాటర్ అంటే ఏమిటి? సహజంగా ఖనిజాలు కలిగిన నీటిని శుద్ధి చేసి బాటిళ్లలో నింపి విక్రయించేదే మినరల్ వాటర్ అని అధికారులు చెబుతున్నారు. కాల్షియం, మగ్నీషియం వంటి ఖనిజాలు తగిన మోతాదులో ఉండేలా ప్రాసెసింగ్ చేస్తారని పేర్కొంటున్నారు. అయితే అన్ని బ్రాండ్లు ఒకే నాణ్యత కలిగి ఉండవని, ధృవీకరణ గుర్తులు చూసి కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. ఆరోగ్య పరంగా గమనించాల్సిన అంశాలు సురక్షితంగా శుద్ధి చేసిన నీరు తాగితే జీర్ణక్రియ, శరీర పనితీరు సక్రమంగా సాగుతుందని వైద్యులు చెబుతున్నారు. కానీ నకిలీ లేదా సరిగా శుద్ధి చేయని బాటిల్ నీరు ఆరోగ్యానికి హానికరమని హెచ్చరిస్తున్నారు. మూత్రపిండాలు, జీర్ణవ్యవస్థకు సమస్యలు రాకుండా నీటి నాణ్యతపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగంపై ఆందోళన మినరల్ వాటర్ బాటిళ్ల అధిక వినియోగం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు పెరుగుతున్నాయని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపయోగించిన బాటిళ్లను సక్రమంగా రీసైకిల్ చేయడం అవసరమని పేర్కొంటున్నారు. సాధ్యమైనంత వరకు ఇంట్లోనే నీటిని శుద్ధి చేసి వినియోగించడం మంచిదని సూచిస్తున్నారు. మినరల్ వాటర్ సురక్షితమైనదే అయినప్పటికీ, అవగాహనతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పసిడి, రజతం కొనుగోలు చేసే వారికి శుభవార్త



**హైదరాబాద్** ఇటీవల వరుసగా పెరిగిన పసిడి, రజతం ధరలు తాజాగా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ పరిణామాలు, పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వంటి కారణాలతో దేశీయ మార్కెట్‌లో ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. దీంతో పసిడి, రజతం కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి ఇది అనుకూల పరిస్థితిగా మారింది. దేశీయ మార్కెట్‌లో మంగళవారం ఉదయం నాటికి 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ. 1,55,060గా నమోదైంది. సోమవారం ధరతో పోల్చితే రూ. 1,530 తగ్గింది. అలాగే రజతం ధరలోనూ గణనీయమైన తగ్గుదల కనిపించింది. కిలో రజతం ధర ఒకే రోజు రూ. 8 వేల మేర తగ్గి రూ. 2,60,000కు చేరింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ. 1,54,910గా ఉండగా, 22 క్యారెట్ల పది గ్రాముల ధర రూ. 1,42,000గా నమోదైంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో కూడా ఇదే ధోరణి కొనసాగుతోంది. అక్కడ 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ. 1,55,060గా, 22 క్యారెట్ల పది గ్రాముల ధర రూ. 1,42,150గా ఉంది. రజతం ధరలు కూడా తగ్గుతూ కొనుగోలుదారులకు ఊరట కలిగిస్తున్నాయి. హైదరాబాద్‌లో కిలో రజతం ధర రూ. 2,65,000గా ఉండగా, న్యూఢిల్లీలో రూ. 2,60,000గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితి, ధరల పెరుగుదల తర్వాత వచ్చిన సర్దుబాటు కారణంగా ఈ తగ్గుదల చోటుచేసుకున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# ఏప్రిల్ 1 నుంచి మారనున్న క్రెడిట్ కార్డు నియమాలు..




**హైదరాబాద్** కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం 2026 ఏప్రిల్ 1 నుంచి క్రెడిట్ కార్డు వినియోగానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన మార్పులు అమలులోకి రానున్నాయి. డిజిటల్ లావాదేవీలలో పారదర్శకత పెంచడం, అధిక విలువ గల ఖర్చులను పర్యవేక్షించడం లక్ష్యంగా ఈ మార్పులు తీసుకువస్తున్నారు. అధిక విలువ లావాదేవీలపై నిఘా కొత్త నిబంధనల ప్రకారం క్రెడిట్ కార్డు బిల్లులను నగదుగా చెల్లించినప్పుడు ప్రత్యేకంగా పరిశీలిస్తారు. ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం నగదు చెల్లింపులు లక్ష రూపాయలు లేదా అంతకంటే ఎక్కువైతే, సంబంధిత బ్యాంకు ఆ వివరాలను ఆదాయపు పన్ను శాఖకు తెలియజేస్తుంది. అలాగే నగదు రహిత విధానంలో బిల్లుల చెల్లింపు పది లక్షలు లేదా అంతకంటే ఎక్కువైతే, ఆ లావాదేవీ నిర్దిష్ట ఆర్థిక లావాదేవీ కింద నమోదు అవుతుంది. ఈ వివరాలు వార్షిక సమాచార ప్రకటనలో కనిపిస్తాయి. పాన్ కార్డు తప్పనిసరి ఇకపై కొత్త క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో పాన్ కార్డు తప్పనిసరి కానుంది. పాన్ లేకుండా కొత్త కార్డు జారీ చేయరు. అదే సమయంలో క్రెడిట్ కార్డు వివరాలను చిరునామా రుజువుగా కూడా ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అయితే ఆ వివరాలు మూడు నెలల కంటే పాతవి కాకూడదు. కార్యాలయ కార్డు వినియోగంపై కొత్త నిబంధన ఒక సంస్థ ఉద్యోగికి అధికారిక అవసరాల కోసం కార్డు ఇచ్చినప్పుడు, దానిని వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగిస్తే సంస్థ తిరిగి చెల్లించిన మొత్తాన్ని పన్ను విధించదగిన ప్రయోజనంగా పరిగణిస్తారు. డిజిటల్ చెల్లింపులకు ప్రాధాన్యం క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్ ద్వారా పన్ను చెల్లింపులను అధికారిక మార్గాలుగా గుర్తించారు. దీంతో ఆన్‌లైన్ పన్ను చెల్లింపులు మరింత సులభంగా మారనున్నాయి. ఈ మార్పులతో ఆర్థిక లావాదేవీలపై పర్యవేక్షణ పెరగడంతో పాటు పన్ను వ్యవస్థలో పారదర్శకత కూడా పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

# మార్కెట్లకు బ్యాంకింగ్, ఐటి షేర్ల కళ..



**ముంబై** దేశీయ షేర్ మార్కెట్లు వరుసగా రెండో రోజు లాభాలతో ముగిశాయి. ప్రపంచ మార్కెట్ల నుంచి బలమైన సంకేతాలు లేకపోయినా, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఐటి రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో సూచీలు పైకి కదిలాయి. మంగళవారం వ్యాపారం ముగిసే సమయానికి సెన్సెక్స్ 173.81 పాయింట్లు పెరిగి 83,450.96 వద్ద నిలిచింది. నిఫ్టీ 42.65 పాయింట్లు లాభపడి 25,725.40 వద్ద ముగిసింది. మొత్తం వ్యాపార సమయంలో ప్రభుత్వ రంగ బ్యాంకు సూచీ రెండు శాతానికి పైగా పెరిగి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. ఐటి రంగ షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. అయితే లోహ రంగంలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో లోహ రంగ సూచీ దాదాపు ఒక శాతం నష్టపోయింది. విస్తృత మార్కెట్‌లో మధ్యస్థ, చిన్న స్థాయి సంస్థల షేర్లు స్వల్ప లాభాలు నమోదు చేశాయి. సెన్సెక్స్‌లో ఐటీసీ, బీఈఎల్, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ, ఏషియన్ పెయింట్స్, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో నిలిచాయి. మరోవైపు ఎటర్నల్, ట్రెంట్, టాటా స్టీల్, రిలయన్స్, ఎం అండ్ ఎం, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టపోయాయి. మార్కెట్ విశ్లేషకుల ప్రకారం నిఫ్టీ 25,760 నుంచి 25,800 స్థాయిలో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటుండగా, 25,550 నుంచి 25,600 స్థాయిలో మద్దతు లభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో రూపాయి విలువ పెద్దగా మార్పులు లేకుండా 90.68 వద్ద స్థిరంగా కొనసాగింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గడంతో సురక్షిత పెట్టుబడిగా భావించే పసిడిపై డిమాండ్ తగ్గింది. ఫలితంగా పసిడి ధరలు కూడా తగ్గుముఖం పట్టినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# రూ. 60 వేలలోపే ఐఫోన్ 16 ప్రో..



**హైదరాబాద్,** ప్రీమియం స్మార్ట్‌ఫోన్ కొనాలని ఎదురు చూస్తున్న వారికి శుభవార్త అందింది. ప్రముఖ సాంకేతిక సంస్థ ఆపిల్ తయారు చేసిన ఐఫోన్ 16 ప్రోపై ప్రస్తుతం భారీ ధర తగ్గింపు అందుబాటులోకి వచ్చింది. గతంలో లక్ష రూపాయలకుపైగా ఉన్న ఈ ఫోన్ ఇప్పుడు వివిధ తగ్గింపులు, పాత ఫోన్ మార్పిడి ఆఫర్లతో కలిసి రూ. 60 వేలలోపే పొందే అవకాశం ఏర్పడింది. ఆన్‌లైన్ కొనుగోలు సమయంలో ఎంపిక చేసిన బ్యాంకు కార్డులను ఉపయోగిస్తే వెంటనే ధర తగ్గింపు లభిస్తుంది. అదనంగా పాత ఫోన్‌ను మార్పిడి చేసుకుంటే మరింత భారీ తగ్గింపు పొందవచ్చు. పాత ఫోన్ స్థితి, మోడల్ ఆధారంగా గరిష్టంగా పెద్ద మొత్తంలో ధర తగ్గింపు లభించడం వల్ల మొత్తం ధర గణనీయంగా తగ్గుతోంది. అన్ని ఆఫర్లను సరిగ్గా ఉపయోగిస్తే ప్రారంభ ధరతో పోల్చితే దాదాపు సగానికి సమానంగా ఈ ఫోన్ లభిస్తోందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. కొత్త మోడళ్లు మార్కెట్లో ఉన్నప్పటికీ ఐఫోన్ 16 ప్రో పనితీరు పరంగా ఇప్పటికీ ముందంజలోనే ఉందని వినియోగదారులు భావిస్తున్నారు. శక్తివంతమైన ప్రాసెసర్ కారణంగా భారీ గేమ్స్, పెద్ద యాప్‌లు సాఫీగా పనిచేస్తాయి. పెద్ద పరిమాణం గల తెర, మెరుగైన చిత్రీకరణ సామర్థ్యం, స్పష్టమైన వీడియో చిత్రీకరణ వంటి లక్షణాలు ఈ ఫోన్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయి. ముఖ్యంగా ఫోటోలు, వీడియోలు తీసే వారికి ఇది మంచి ఎంపికగా నిలుస్తోంది. అయితే ఈ ఆఫర్ పరిమిత కాలం మాత్రమే ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు చేయాలనుకునే వారు షరతులు, నిబంధనలు ముందుగా పరిశీలించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆన్‌లైన్ వేదికలలో ఈ తగ్గింపులు ఎక్కువగా లభించే అవకాశముందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

## మురుగన్ నేపథ్యంతో శివకార్తికేయన్ కొత్త చిత్రం..




**చెన్నై** కోలీవుడ్‌లో సంచలన విజయాలతో ముందుకు సాగుతున్న శివకార్తికేయన్ తన 26వ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్‌తో అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. 'సేయోన్' పేరుతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన తొలి చూపులను చిత్రబృందం విడుదల చేయగా, సామాజిక మాధ్యమాల్లో మంచి స్పందన లభిస్తోంది. గతంలో భారీ విజయాన్ని సాధించిన చిత్రానంతరం మరో శక్తివంతమైన కథతో ఆయన ప్రేక్షకుల ముందుకు రాబోతుండటం విశేషంగా మారింది. తొలి చూపుల్లో శివకార్తికేయన్ సంప్రదాయ దుస్తుల్లో, విభూతి మరియు రుద్రాక్షలతో కనిపిస్తూ భిన్నమైన పాత్రలో ఆకట్టుకుంటున్నారు. చిత్ర కథ తమిళ దేవుడు మురుగన్ నేపథ్యంతో ముడిపడి ఉండొచ్చని తొలి చూపుల ద్వారా సంకేతాలు కనిపిస్తున్నాయి. 'సేయోన్' అనే పదానికి రాజు అనే అర్థం ఉండగా, మురుగన్‌ను తమిళంలో ఇదే పేరుతో కూడా పిలుస్తారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నటుడు కమల్ హాసన్ తన స్వంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ ద్వారా ఆర్. మహేంద్రన్‌తో కలిసి నిర్మిస్తున్నారు. భారీ విజయానంతరం ఈ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో సినీ వర్గాల్లో అంచనాలు పెరిగాయి. దర్శకుడు శివకుమార్ మురుగేశన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ప్రస్తుతం చిత్ర నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. విడుదల తేదీపై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.

## పదో తరగతి పరీక్షలకు వైభవ్ సూర్యవంశీ డుమ్మా!




**న్యూఢిల్లీ** యువ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈ ఏడాది పదో తరగతి బోర్డు పరీక్షలకు హాజరు కావడం లేదు. ఇటీవల ముగిసిన పద్దెనిమిదేళ్ల లోపు ప్రపంచ కప్ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో గుర్తింపు పొందిన ఆయన ప్రస్తుతం రాబోయే భారతీయ ప్రీమియర్ లీగ్ పోటీలపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో పరీక్షలకు సరైన సిద్ధత సాధ్యం కాకపోవడంతో ఈసారి పరీక్షలను వదిలేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది బీహార్ రాష్ట్రంలోని తాజ్‌పుర్ ప్రాంతంలో చదువుతున్న సూర్యవంశీ గత కొంతకాలంగా వరుస క్రికెట్ పోటీలతో బిజీగా ఉన్నాడు. పద్దెనిమిదేళ్ల లోపు ప్రపంచ కప్‌లో అతని బ్యాటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫైనల్ పోటీలో అతను వేగవంతమైన శతకం సాధించి జట్టుకు కీలక విజయాన్ని అందించాడు. మొత్తం పోటీల్లో ఏడు మ్యాచ్‌లలో భారీ పరుగులు సాధించి ప్రతిభ చాటుకున్నాడు. ప్రస్తుతం నాగపూర్‌లో జరుగుతున్న శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న సూర్యవంశీ రాబోయే లీగ్ పోటీల కోసం కఠినంగా సాధన చేస్తున్నాడు. రాజస్థాన్ జట్టు తరఫున ఆడనున్న అతను తన ఆటపై పూర్తి దృష్టి పెట్టడంతో ఈ ఏడాది విద్యా పరీక్షలను వదిలేయాల్సి వచ్చినట్లు కోచ్ వర్గాలు తెలిపాయి. క్రీడా రంగంలో ముందుకు సాగేందుకు యువ ఆటగాడు తీసుకున్న ఈ నిర్ణయం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## వేసవి బరిలో మెగా సినిమాలు థియేటర్ల వద్ద భారీ పోటీ




**హైదరాబాద్** తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఇటీవల వరుస విజయాలతో దూసుకెళ్తోంది. సంక్రాంతి కానుకగా విడుదలైన 'శంకర వరప్రసాద్' చిత్రం నాలుగు వందల కోట్లకు పైగా వసూళ్లు సాధించి టాలీవుడ్ శక్తిని మరోసారి చాటిచెప్పింది. ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ ఈ వేసవి కాలంలో కూడా భారీ చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ముఖ్యంగా మెగా హీరోల సినిమాలు బాక్సాఫీస్ వద్ద హాట్ టాపిక్‌గా మారాయి. వేసవి రేసులో మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఇందులో పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. మాస్ వినోదంగా రూపొందుతున్న ఈ చిత్రం మార్చి 26న విడుదలకు సిద్ధమవుతోంది. మరోవైపు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' మే నెలలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు చిత్రాలపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీటితో పాటు ఏప్రిల్ 30న 'పెద్ది' చిత్రం కూడా విడుదలకు సిద్ధమవుతోంది. అంతేకాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన 'టాక్సిక్', 'ధురంధర్ 2', 'డెకాయిట్' వంటి చిత్రాలు కూడా వేసవి బరిలో నిలవనున్నాయి. అయితే ప్రధానంగా మెగా హీరోల చిత్రాలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఈ వేసవిలో ఏ చిత్రం అతిపెద్ద విజయాన్ని సాధించి కొత్త రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.

## సూపర్-8లో ఆరు జట్లు మాజీ ఛాంపియన్లకు గండం..!




**హైదరాబాద్** భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న పురుషుల టీ20 ప్రపంచకప్‌లో అంచనాలు తలకిందులవుతున్నాయి. ఫేవరెట్‌లుగా బరిలోకి దిగిన పలు జట్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోతుండగా, చిన్న జట్లు సంచలన ప్రదర్శనతో పోటీలో ఉత్కంఠను పెంచుతున్నాయి. లీగ్ దశ ముగింపు దశకు చేరుకోగా భారత్, శ్రీలంక, వెస్టిండీస్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్లు ఇప్పటికే సూపర్-8లోకి ప్రవేశించాయి. మిగిలిన రెండు స్థానాల కోసం పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. లీగ్ దశలో అనూహ్య ఫలితాలు నమోదు కావడంతో మాజీ ఛాంపియన్ల పరిస్థితి క్లిష్టంగా మారింది. ఆస్ట్రేలియా, పాకిస్థాన్ జట్లు నిష్క్రమించే ప్రమాదంలో పడగా, జింబాబ్వే, అమెరికా జట్లు రేసులో నిలిచి ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. గ్రూప్ సీ నుంచి వెస్టిండీస్, ఇంగ్లండ్ ముందంజలో ఉండగా, గ్రూప్ డీ నుంచి దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ సూపర్-8 బెర్తులు ఖాయం చేసుకున్నాయి. గ్రూప్ ఏ నుంచి భారత్, గ్రూప్ బీ నుంచి శ్రీలంక మాత్రమే అర్హత సాధించడంతో మిగిలిన స్థానాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. గ్రూప్ ఏలో భారత్ వరుస విజయాలతో ముందంజ వేసింది. అమెరికాపై కష్టపడి గెలిచిన భారత జట్టు, ఆ తర్వాత నమీబియా, పాకిస్థాన్‌లపై విజయాలు సాధించి సూపర్-8లోకి చేరింది. రెండో స్థానానికి అమెరికా, పాకిస్థాన్ మధ్య పోటీ నెలకొంది. చివరి లీగ్ మ్యాచ్‌లో విజయం సాధించిన అమెరికా ప్రస్తుతం నాలుగు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. పాకిస్థాన్ తమ చివరి మ్యాచ్‌లో గెలిస్తేనే తదుపరి దశలో నిలిచే అవకాశం ఉంది. గ్రూప్ బీ నుంచి ఆతిథ్య శ్రీలంక అద్భుత ప్రదర్శనతో ముందంజ వేసింది. పథుమ్ నిశాంక అద్భుత శతకంతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించిన లంక జట్టు ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఒమన్, ఆస్ట్రేలియాపై విజయాలతో జింబాబ్వే కూడా పోటీలో నిలిచి రెండో స్థానానికి బలమైన అభ్యర్థిగా మారింది. ఐర్లాండ్‌పై గెలిస్తే జింబాబ్వే సూపర్-8లోకి ప్రవేశించడం ఖాయం అవుతుంది. అదే సమయంలో మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియా పరిస్థితి సంక్లిష్టంగా మారింది. తమ చివరి మ్యాచ్‌లో గెలిచినా ఇతర ఫలితాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈసారి ప్రపంచకప్‌లో పెద్ద జట్లు ముందంజ వేస్తాయా లేక చిన్న జట్లు మరో సంచలనం సృష్టిస్తాయా అన్నది ఆసక్తికరంగా మారింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com